తల్లిని మించిన దైవం లేదు

కేపీహెచ్‌బీ కాలనీ 6వ పేజ్ మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాతృ దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మందలపు సాయిబాబా చౌదరి పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. తల్లిని మించిన దైవం లేదని, ప్రతిఒక్కరూ తల్లులను గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు రేఖారాజు, ప్రతిభ, రమారెడ్డి, లక్ష్మి, సరోజ, దేవి తదితరులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, మే 12*

ప్రభుత్వ బధిరుల బాలుర ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

మలక్‌పేట, మే 12: మలక్ పేట నల్గొండ చౌరస్తాలోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలోని ప్రభుత్వ బధిరుల బాలుర ఆశ్రమ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ కే. నాగలక్ష్మి తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి విద్యార్థులు ఈ పాఠశాలలో అడ్మిషన్లు పొందవచ్చునని, పాఠశాలలో అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, టీసీ, మూడు పాస్ పోర్టు సైజ్ ఫొటోలు తీసుకొని రావాలని ఆమె సూచించారు. పాఠశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు విద్యాబోధనతో పాటు ఉచిత భోజనం, హాస్టల్ వసతి, యూనిఫామ్ లు, కాస్మెటిక్ చార్జీలు ఇవ్వబడతాయని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థికి కాస్మెటిక్స్ చార్జీల కింద నెలకు రూ. 250 ఇవ్వబడతాయని ఆమె తెలిపారు . పాఠశాల పని దినాల్లో (సెలవు రోజుల్లో కాకుండా) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అడ్మిషన్లు తీసుకోబడతాయని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు 76749 33347, 9000 221 301 నంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు.

2025లో నూరు శాతం ఉత్తీర్ణత

2024-2025 ఏడాదికి గాను ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలలోని 23 మంది విద్యార్థులకు గాను 15 మంది ఫస్ట్ క్లాస్‌లో, 8 మంది విద్యార్థులు సెకండ్ క్లాస్‌లో పాస్ అయ్యారని ఆమె తెలిపారు.

గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

గౌతమ బుద్ధుడి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల, మే 12 :మానవాళికి దిశానిర్దేశం చేసిన గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు అని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ సాయి బాబానగర్‌లోని 'నక్షిణ్ బుద్ధ విహార్' దేవాలయంలో నిర్వహించిన బుద్ధ జయంతి కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చన్నారు. బాహ్య, శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బుద్ధ దేవాలయం కమిటీ అధ్యక్షులు యశ్వంత్ జోన్డేల్, ఉపాధ్యక్షులు భీమ్‌రావు కాండే, ప్రధాన కార్యదర్శి దిలీప్, జి.గౌతమ్, డబ్ల్యూ. దమ్మానం, కె. బాలాజీ, నాయకులు పెద్ద వెంకటస్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, కావలి రవి, వల్లీ భాయ్, జాంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో సదుపాయాల కల్పనకు కృషి

శ్మశానవాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

బాలానగర్, మే 12: శ్మశానవాటికలో సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట గౌడ శ్మశానవాటికలో రూ.1కోటి లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కోట్లాది నిధులు కేటాయించి అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలపై అనేకమార్లు విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో విఫలమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు గడ్డం నర్సింగరావు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, గౌడ్స్ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, మధు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మల్లికార్జున్ గౌడ్, శేఖర్ గౌడ్, జయరాం గౌడ్, కేశవ్ గౌడ్, వినయ్ గౌడు, సంతోష్ గౌడ్, అమర్ గౌడ్, విద్యాసాగర్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో కశ్మీరు అందాలు

కేపీహెచ్‌బీ కాలనీలో కశ్మీర్ అందాలతో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు రాజా రెడ్డి, వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ...వేసవికాలంలో పిల్లలు, యువకుల కోసం కశ్మీర్ అందాలతో నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రత, జలకన్య విన్యాసాలు.. కాశ్మీరు లోయలను తిరిగి వచ్చిన అనుభూతిని కల్పించేలా ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు. నగరంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, మే 12*

అపార్ట్‌మెంట్‌వాసులు కలిసి కట్టుగా ఉండాలి

ఎమ్మెల్యేను కలిసిన ఎలైట్ కౌంటీ అపార్ట్‌మెంట్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు

ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన ఎలైట్ కౌంటీ అపార్ట్‌మెంట్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు

దుండిగల్, మే 12: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ విప్, కేపీ.వివేకానంద్‌ను సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీ ఎలైట్ కౌంటీ అపార్ట్‌మెంట్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను అభినందించి మాట్లాడారు. అపార్ట్‌మెంట్ వాసులు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండి, సంక్షేమ సంఘం నాయకులతో కలిసి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మహ్మద్ సిద్ధిక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రావు, జనరల్ సెక్రెటరీ పిల్లి శంకర్, కోశాధికారి నరేశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రషీదుల్లా ఖాన్, సతీశ్, రవీంద్రనాథ్, నాగ తేజ, ఎం.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

నందన వనం పార్కు కాంపౌండ్ కూల్చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

దళిత రత్న ఎన్ఎస్ఆర్ రాజు

కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ నర్సింహకు వినతి పత్రం అందజేస్తున్న దళిత రత్న ఎన్ఎస్ఆర్ రాజు

జీడిమెట్ల, మే 12 :సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీలోని నందన వనం పార్కు కాంపౌండ్ వాల్ కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గోడలు కట్టించి చుట్టూ జాలిని ఏర్పాటు చేయాలని డాక్టర్ బీఆర్.అంబేద్కర్, అండ్ డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ చైర్మన్, దళితరత్న ఎన్ఎస్ఆర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను ఆయనతోపాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అండ్ డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూరారం కాలనీలోని ఈ పార్కులో గతంలో చుట్టు పక్కల ప్రజలు పచ్చటి చెట్లను పెంచి పోషించారన్నారు. కాంపౌండ్ వాల్‌ని కొంత భాగం పగులగొట్టి లోపలికి దారి చేసుకుని తాగుబోతులకు, గంజాయి, గుడుంబా తాగే వారికి పార్కులో విచ్చలవిడిగా కేకలు వేసుకుంటూ అరుచుకుంటూ ఉంటారన్నారు. దీంతో చుట్టూ పక్కల నివాసం ఉండే వారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. కూల్చివేసిన కాంపౌండ్‌వాల్‌ను కట్టించి చుట్టూ జాలి వేయించి పచ్చటి చెట్లు పెట్టించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా కార్పొరేటర్ రవీందర్ రెడ్డి జన్మదినోత్సవం

బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు బాలానగర్‌లో ఘనంగా జరిగాయి. సోమవారం డివిజన్ పరిధి వినాయక్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు, ఆయన కుటుంబ సభ్యులు కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కాగా, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఇండియా-పాకిస్థాన్ యుద్ధం కారణంగా వేడుకలకు దూరంగా ఉన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీకి డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మందడి సుధాకర్ రెడ్డి, పంజా రామచందర్ ముదిరాజ్, శ్రీనివాసరాజు, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, నర్రా దేవేందర్ రెడ్డి, భాజని నాగేందర్ గౌడ్, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సుజాత గౌడ్, బీఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు. *– బాలానగర్, మే 12*

అంజయ్యనగర్‌లో మహిళలపై కబ్జాదారుల దాడి

రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

శేరిలింగంపల్లి, మే 12: కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో కబ్జాదారులు మరోసారి రెచ్చిపోయారు. ఓ ఇంటిపై దాడి చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన కబ్జాదారులను అడ్డుకున్న మహిళలపై దాడి చేసి గాయపరిచారు. తమపై జరిగిన దాడిపై మహిళలు రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలు బాధితుల కథనం ప్రకారం.. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వే నంబర్-136లో గల అంజయ్యనగర్‌లో ముతోజు మధు అనే వ్యక్తి తన కుటుంబంతో గత 15 ఏండ్లుగా నివాసం ఉంటున్నాడు. మధు సదరు స్థలంలో నిర్మించుకున్న ఇంటికి జీహెచ్ఎంసీ నుంచి ఇంటి నంబర్- 209/136/1/ఏ ను పొందడంతో పాటు విద్యుత్ కనెక్షన్, మంజీరా నీటి కనెక్షన్ పొందాడు. కాగా, వీరి ఇంటి ఎదురుగా ఉండే షేక్ రహీం, చాంద్‌పాషా కొన్ని రోజుల కిందట సదరు స్థలం తమదంటూ వచ్చారు. నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి తమ స్థలం కబ్జాకు యత్నించారని బాధితులు వాపోయారు. ఒకసారి ఇతరుల వద్ద నుంచి కొనుగోలు చేశామని, మరోసారి శేరిలింగంపల్లి రెవెన్యూ కార్యాలయం తమకు పట్టా మంజూరు చేసిందంటూ ఆక్రమించేందుకు ప్రయత్నించారన్నారు. మధు లేని సమయంలో ఇంటిపైకి దాడి చేసి ఆక్రమించేందుకు ప్రయత్నించగా.. షేక్ రహీం, చాంద్‌పాషాపై రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు గతంలో 283/2025 సెక్షన్ కింద కేసు నమోదు చేశారని బాధితులు తెలిపారు. అనంతరం కబ్జాదారులు కోర్టుకు వెళ్లడంతో ప్రస్తుతం వివాదం కోర్టులో ఉందన్నారు కాగా, సోమవారం మధు ఇంట్లో లేని సమయంలో షేక్ రహీం, అతడి భార్య షేక్ చాంద్ పాషా అతడి భార్య కలిసి ఒక్కసారిగా మధు ఇంటిపై దాడి చేశారని, ఇంటిని కూల్చివేసేందుకు ప్రయత్నించగా.. మధు భార్య నిర్మల, కుమార్తె ఆమని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో రహీం, చాంద్‌పాషా, వారి అనుచరులతో కలిసి నిర్మల, ఆమనిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతోపాటు అసభ్య పదజాలంతో దూషించారు. ఈ విషయమై బాధితులు డయల్ 100కు ఫోన్ చేయగా.. రాయదుర్గం పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. తమపై జరిగిన దాడిపై ఆమని, నిర్మల రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ కార్యాలయాల ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి సూచించారు. సోమవారం ఆయా కార్యాలయాల్లో జరిగిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి ఆయా విభాగాల అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు 11 ఫిర్యాదులు అందినట్లు డీసీలు వెల్లడించారు. *– కుత్బుల్లాపూర్, మే 12*

కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ శ్రీనివాసరావుకు సమస్యలు తెలుపుతున్న కాలనీవాసులు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 12: కేపీబీహెచ్ కాలనీ 7వ పేజ్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రీనివాసరావు అన్నారు. కాలనీ 7వ పేజ్‌లో విద్యుత్ వీధి దీపాలు వెలగడంలేదని, వీధి కుక్కల బెడద పెరిగిందని, డ్రైనేజీ తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వైన్‌షాప్‌తో పోకిరిల వేధింపులు పెరిగాయని, ఫుట్‌పాత్ ఆక్రమణలు పెరిగాయని వంటి పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అడహక్ కమిటీ సభ్యులు ప్రతాప్, బత్తుల హరిబాబు, వేణుగోపాల్ బాబు, పొడుగు అప్పారావు, బసవి అంజిబాబు, అల్లం వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

కూకల్‌పల్లి జోన్ ఆఫీస్ ప్రజావాణికి 18 ఫిర్యాదులు

కూకట్పల్లి జోన్ ఆఫీస్ లో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జెడ్సీ అపూర్వ చౌహాన్, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 12: కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 18 ఫిర్యాదులు వచ్చినట్లు జెడ్సీ అపూర్వ చౌహాన్ తెలిపారు. ఈ ఫిర్యాదులలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 11, ఇంజినీరింగ్ విభాగానికి 7 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అలాగే మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 3 ఫిర్యాదులు రాగా ...టౌన్ ప్లానింగ్ విభాగానికి 2, ఎల్వక్ట్రికల్ విభాగానికి 1 ఫిర్యాదులు వచ్చాయి. కూకట్పల్లి సర్కిల్లో 3 ఫిర్యాదులు రాగా... 2 టౌన్ ప్లానింగ్ విభాగానికి, 1రెవెన్యూ విభాగానికి వచ్చినట్లు గంట సర్కిల్ల డిప్యూటీ కమిషనర్లు వంశీకృష్ణ, గంగాధర్ లు తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నర్సింగ్ వృత్తి పవిత్రమైనది

కేపీహెచ్‌బీ కాలనీ, మే 12: వైద్యశాలలో నర్సింగ్ వృత్తి పవిత్రమైనదని, నర్సులు అందిస్తున్న సేవలు మరువలేనివని ప్రముఖ డాక్టర్ లక్ష్మీకమలాకర్ అన్నారు. సోమవారం ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి రామ్ దేవరావు వైద్యశాలలో నర్సులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్లోరెన్స్ నైటింగేల్ మదర్ థెరిసాలను ఆదర్శంగా తీసుకొని నర్సులు సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యశాల మెడికల్ డైరెక్టర్ కమలాకర్, సీఈవో ఎన్.యోబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అర్చన మోరే తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి, మే 12 :లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలోనీ పద్మ అపార్ట్‌మెంట్‌లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రొఫెసర్ అదర్ హబీబ్ సిద్ధిఖి ముఖ్య అతిథిగా హాజరై నర్సుల యొక్క గొప్పదనాన్ని వివరించారు. అనంతరం వివిధ హాస్పిటళ్లలో సేవలందిస్తున్న నర్సులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్దన్, సమ్మయ్య చౌదరి, కొండల్‌రెడ్డి, బాలరాజు, విజయలక్ష్మి, నాగమణి, జీవీ రావు, సత్యనారాయణ, ప్రేమ్ సింగ్, జిల్ మల్లేశ్, ఖాదర్ మొయినుద్దీన్, శివపామిరెడ్డి, ఇమామ్, పాండు, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్, మే 12: అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హఫీజ్ పెట్ మైమరీ హెల్త్ సెంటర్‌లో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనారిటీ మోర్చా నాయకులు ఎండీ సలీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేశ్‌యాదవ్ నర్సులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో డా.అనూష, బీజేపీ జిల్లా నాయకులు బాబూరెడ్డి, పవన్, దేవేందర్ దాస్, రాజ్ దీప్ ఉన్నారు.

ఒకటిన తులసీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

సమావేశంలో పాల్గొన్న తులసీనగర్ కార్యవర్గ సభ్యులు

అల్లాపూర్, మే 12: తులసీనగర్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జూన్ ఒకటో తేదీన సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి కె.సురేందర్, ఏజీవీ ప్రసాదరావులను ఎన్నుకున్నారు. ఈనెల మే 18,19 తేదీల్లో నామినేషన్లు, 21న ఉపసంహరణ, 22న గుర్తుల కేటాయింపు, జూన్ 1వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో సాంబయ్య, బంగారు, సురేశ్, శ్రీనివాస్, సూర్యచంద్ర, శేఖరా చారి, రాములు, హనుమండ్లు, సత్తమ్మ, కిషన్‌సింగ్, విజయ్, అంకిత్, మోహన్, ఎల్లయ్య, సత్యారెడ్డి, సుందర్ రెడ్డి, దర్శన్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత కాలనీల్లో పక్కా రహదారుల నిర్మాణం

రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

మియాపూర్, మే 12: కాలనీ ఇండ్లల్లోని అంతర్గత రహదారులలో పక్కా రహదారుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు పేర్కొన్నారు. పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, ఎక్కువ కాలం మన్నేలా మాడాలని సూచించారు. రహదారులు తాగునీరు డ్రైనేజీ వరద కాలువల నిర్మాణం వంటి వసతులను అన్ని కాలనీల్లో పూర్తిస్థాయిలో కల్పించే దిశగా ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాలనీ ప్రజల భాగస్వామ్యంతో పనులను చేపడుతున్నామని, ఎప్పటికప్పుడు అధికారులతో పాటు ప్రజలు సైతం తగు పర్యవేక్షణ చేయాలని కార్పొరేటర్ సూచించారు. ఇంజినీరింగ్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

కుత్బుల్లాపూర్, మే 12: పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు చేసి పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కొంపల్లి ఎన్సీఎల్ కాలనీ ప్లాట్ నంబర్-44 ఏ బ్లాక్ ఎమరాల్డ్ రెసిడెన్సిలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయంగా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకోవడంతో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో పెరిచెర్ల వీఎస్ఎన్ రాజు, చీరి నర్సింగరావు, ముల్కల మనోహర్, గుర్రాల రాఘవరెడ్డి, పడకంటి రాజు, జిన్నా రవీందర్‌రెడ్డిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద లభించిన 83,920 నగదు, ఆరు ఫోన్లు, మూడు సెట్ల పేకాట ముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

జగద్గిరిగుట్ట, మే 12: రద్దయిన కార్మిక హక్కులు సాధించుకునేలా పోరాటం చేద్దామని ఐఎన్‌టీయూసీ నేతలు పిలుపునిచ్చారు. ఈనెల 20న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ రంగారెడ్డినగర్, గాంధీనగర్ పారిశ్రామికవాడల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. లేబర్ కోడ్ల రద్దు, పీఎఫ్, పెన్షన్ అమలుతోపాటు కార్మికుల సంక్షేమం కోసం కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు ప్రజాస్వామ్యవాదులు సమ్మెలో పాల్గొనాలని కోరారు. సంఘం నేతలు చింతల నాగరాజు, ఐలయ్య, జనార్దన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 12: కూకట్‌పల్లి(కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు(కేజీ-రూపాయలు)కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 15, ఫ్రెంచ్ బీన్స్ 125, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 23, దొండ 25, చిక్కుడు 65, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీరా 28, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 11, చామగడ్డ 35, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

PASSPORT LOST
I, BANDARU PRASHANTHI, W/o. Cherukommu Shankar Goud, R/o. H.No. 15-21-35, Balaji Nagar, Kukatpally, Hyderabad, T.G. I Lost My Original Passport at Lingampally Bus Stop as this premises, while Passport No. P8038787, issue Date: 22/02/2017. If anybody found, please Contact:
9948725445